# బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు






**కాశీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక అభిషేకాలు.. ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు**

తెలుగు జ్యోతి న్యూస్
షాద్ నగర్ ప్రతినిధి జులై,17

బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని కిషన్‌నగర్ వేద పాఠశాల ప్రాంగణంలో ఉన్న శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య పరమేశ్వరునికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో మహాభిషేకం నిర్వహించి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, సుఖశాంతులు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజాసేవలో మరింత విజయాలు సాధించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వేద పండితులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ఘనంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ.. ప్రజాసేవే నా లక్ష్యమని నరేందర్ రెడ్డి వెల్లడి**

తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల:జూలై 17




జీడిమెట్ల 132వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఎం.ఎన్. రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డిని పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా నరేందర్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని, సామాజిక సేవలో ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. జన్మదిన వేడుకల సందర్భంగా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజానికి సేవ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలు, పార్టీ నాయకత్వం అందిస్తున్న ప్రోత్సాహమే నాకు మరింత సేవ చేయడానికి స్ఫూర్తినిస్తోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీరారెడ్డి నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 16 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు..



**ఏఎన్ఎం సులోచన సేవలు చిరస్మరణీయం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె సుదర్శన్ గౌడ్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 17



కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో 16 సంవత్సరాల పాటు ఏఎన్ఎంగా సేవలందించి బదిలీపై సరూర్‌నగర్ ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్న సులోచనకు స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికి సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో సులోచన చూపిన నిబద్ధత, ప్రజల పట్ల ఆమెకు ఉన్న సేవాభావం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఆరోగ్య ఉపకేంద్రానికి వచ్చిన ప్రతి రోగికి ఆప్యాయతతో సేవలందిస్తూ, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో విశేష కృషి చేశారని కొనియాడారు. కొత్తూరు పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆమె 16 సంవత్సరాల పాటు అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొంటూ, సులోచన అందించిన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. కొత్త బాధ్యతల్లోనూ ఆమె మరింత ఉన్నత స్థాయిలో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ల లక్ష్మయ్య, చిలకమర్తి నరసింహ, తీగపూర్ ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్ ఇందిర, ఆశా కార్యకర్తలు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని సులోచనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# లింగమయ్య కాలనీలో మురుగు నీటి కుంపటి.. ప్రజల నరకయాతన

**పట్టించుకోని అధికారులు.. దోమల బెడదతో విషజ్వరాల భయం**

అమీన్‌పూర్, జూలై 17 (తెలుగు జ్యోతి):

అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లింగమయ్య కాలనీ మురుగు నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ మురుగు నీరు ఇళ్లలోకి చేరుతుండటంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి చిన్నారులు, వృద్ధులు విషజ్వరాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సమస్యను మున్సిపల్ అధికారులకు, శానిటేషన్ విభాగానికి, ఇంజినీరింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల సమయంలో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు ప్రస్తుతం కాలనీ వైపు కూడా చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. "ఓట్లు అడిగే వరకు మాత్రమే నాయకులు కనిపిస్తారు. గెలిచిన తర్వాత మా సమస్యలు పట్టించుకునే వారు లేరు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దమున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించినప్పుడల్లా "చేస్తాం, చూస్తాం" అంటూ కాలయాపన చేస్తున్నారని, ఇళ్లలోకి మురుగు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు మండిపడుతున్నారు. పై అధికారులు పర్యటనకు వస్తే మాత్రమే హడావుడిగా పనులు చేపట్టి, మిగతా రోజుల్లో ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నారని స్థానికులు విమర్శించారు. వెంటనే మురుగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి,




పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని వారు అధికారులను కోరుతున్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం: టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ





తెలుగు జ్యోతి న్యూస్ దషాద్ నగర్ ప్రతినిధి జులై 17

ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ కొత్తూరులో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో ఎమ్మె సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, యువత పెద్ద సంఖ్యలో సరూర్‌నగర్‌లో జరిగే యువ సంగ్రామ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం, వడ్డే బాలయ్య, బ్యాగరి సత్తయ్య, జంగయ్య యాదవ్, దేశాల జైపాల్, లక్ష్మణ్ నాయక్, మధుసూదన్ రావు, గుండు సురేష్, అశోక్, జంగయ్య, దయ్యాల పాండు, మోహన్ నాయక్, రఘు నాయక్, వడ్డే మహేష్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో తెలంగాణ రక్షణ సేన జెండా ఎగురవేస్తాం

**వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్**




తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 17:

రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం మియాపూర్‌లోని శుభం బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ పార్టీలో అన్ని విధాలుగా సేవలందించినప్పటికీ తనకు తగిన గుర్తింపు, కనీస గౌరవం కూడా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి అండగా నిలుస్తూ అనేక మందికి సహాయం చేసినప్పటికీ తన సేవలను గుర్తించకపోవడంతోనే పార్టీని వీడినట్లు తెలిపారు. ఇకపై ఆ పార్టీ నాయకత్వంపై తనకు నమ్మకం లేదని పేర్కొన్నారు.

గత పదేళ్లలో స్థానిక నాయకులకు ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ఇక నుంచి తెలంగాణ రక్షణ సేనను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతామని, అన్ని డివిజన్లలో కమిటీలను ఏర్పాటు చేసి రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేస్తామని వెల్లడించారు. "ఇప్పుడే ఆరంభం మాత్రమే... అసలు కార్యాచరణ ఇక ముందు ఉంటుంది" అని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు.

## డీ లిమిటేషన్ బిల్లుకు కాంగ్రెస్ సపోర్టా....

**హైదరాబాద్ :** తెలంగాణా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరో రెండు టెర్ములు తనదే అధికారం అని ప్రతీ సభలో చెబుతూ ఉంటారు. రాసి పెట్టుకోండి అని ఆయన అంటున్నారు. ఇక తాజాగా ఆయన ఖమ్మం సభలో అయితే మీడియాకు నంబర్ చెప్పి మరీ మాకు 2029 లో వచ్చే సీట్లు ఇవ్వే లెక్క కరెక్ట్ అని పక్కాగా చెప్పారు. మాకు 117 సీట్లు వస్తాయని ఆయన అన్నారు.

